సమస్యాపూరణ

రావిపాటి లక్ష్మీనారాయణ

CI

A

సమస్యాపూరణ

★

రావిపాటి లక్ష్మీనారాయణ

తొలికూర్పు

1967

1000 ప్రతులు.

వెల: 0-50.

తొలిపలుకు.

సమస్యాపూరణ యనగా పద్యముయొక్క నాల్గవ పాదము నీయగా మొదటిమూడు పాదముల పూర్తిచేయుట. సాధారణముగా సమస్యకు సహజమైనట్టిదియో, విరుద్ధార్థము కలిగినదియో వికటమైనట్టిదియో విపరీతమైనదియో యొక యర్థముండును. దానిని సరియగు నర్థముండునట్లు పూరింతురు. కొన్ని సమస్యలు కఠినములుగను, దుష్కరప్రాసములుగను, వృత్తములుగను నుండును. కొన్ని సులభములయి కందాది పద్యములుగ నుండును. పూర్వకవులు హృద్యములుగ పూరించిన సమస్య లెన్నియో గలవు. 'కప్పను గనినంత పాము గడగడ వడకెన్' అను సమస్యను "వెం/కప్పను గనినంత పాము గడగడ వడకెన్" అనియు, 'సతిసతి గలియంగ పురుషసంతతి గలిగెన్' అను దానిని "పతి సాధవ, సతి సతిగలియంగ పురుష సంతతి గలిగెన్" అనియు 'రాత్రిని సూర్యుండు నిప్పురవ్వలు గురిసెన్' అను దానిని "చైత్రమున మాసపున్ శివ/రాత్రిని సూర్యుండు నిప్పురవ్వలు గురిసెన్" అనియు 'కుందేలును గోడిపిల్ల గుటుకున మ్రింగెన్' అను దానిని "ఆ/కుం దేలును గోడిపిల్ల గుటుకున మ్రింగెన్" (అకును తేలును) అనియు, 'కోడిని బ్రాహ్మణుడు నొక్కగుటుకున మ్రింగెన్' అనుదానిని "పు/కోడిని బ్రాహ్మణుడు నొక్కగుటుకున మ్రింగెన్" అనియు, 'కుచముల దఱిగెన్ మగండు కూరలకొఱకై' అను దానిని "లి/కుచముల దఱిగెన్ మగండు కూరల కొఱకై" అనియు (లికుచములనగా నిమ్మకాయలు), 'స్తనములు లేని పూరుషుడు సంస్తవనీయుడుగాడు పృథ్విలో' యను దానిని

"వాక్స తీ స్తనములు లేని పూరుషుడు సంస్తవనీయుడుగాడు పృథ్విలో" (వాక్సతీ/ స్తనములనగా సంగీత సాహిత్యములు) యనియు హృద్యములగు పూర్వకవుల పూరణలెన్నియో గలవు "కుంజరయూథంబు దోమకుత్తుక జొచ్చెన్" అనుదానిని తెనాలి రామకృష్ణుడు 'రంజనసెడి పాండవు లరి/భంజనుడై విరటుగొల్వ బాల్పడి రకటా/సంజయ విధినేమందును/కుంజర యూథంబు దోమకుత్తుక జొచ్చెన్'' అని చేసిన పూరణ సుప్రసిద్ధము. "కాకర పూల్ పూచి నిమ్మకాయలుగాచున్" అను దానిలో 'కాకర' యను దాని నొక స్త్రీ నామముగా నెంచుకొని, నిమ్మచెట్టుకు నీరుపోసినయెడల నో కాకరయను పేరుగలదానా, పూలుపూచి నిమ్మకాయలు గాచున్ యను పూరణ బాగున్నది. "సుగ్రీవుని యెడమకాలు శునకము గఱచెన్" అను దానిని తోలుబొమ్మలాట పిదప పొగ పాటున వదలిన సుగ్రీవుని తోలుబొమ్మ కాలును (తోలు కుక్కకు ప్రీతిగావున) కుక్క కఱచెనను పూరణ రమ్యము. "సంధ్యావందన మాచరింపవలదా చౌశీతిబంధంబులన్'' అను సమస్యను 'సంధ్యావందనమా, చరింపవలదా చౌశీతి బంధంబులన్' అని విఱచి హృద్యముగా తిరుపతి కవులు చేసిన పూరణ ప్రసిద్ధము. ఎలుకలు తమ కలుగులోని కేనుగు నీడ్చెన్' అను దానిని చదరంగమాడునప్పుడుపయోగించు నేనుగాకారము గల చిన్న కొయ్యబొమ్మను నెలుక లీడ్చె నను పూరణ బాగున్నది. ''మాతుమె లవుడాయటంచు సుందరి పల్కెన్'' అని బూతువలె గన్పడు దానిని, యుద్ధమునకు శ్రీరాముడు వచ్చెను, ఓలవకుమారా చూచెదమా

యని సీత పల్కినట్లు పూరించుట హృద్యముగా నున్నది. ఇవి గాక క్రమాలంకారముతో సందముగా పూరించిన పూరణ లెన్నియో గలవు.

ఇక దత్తపదిలో గోలకొండ, మాలముండ, పూలదండ, కొత్తకుండ, యను పదముల భారతార్థముగా పూరించిన "ఓయి ధృతరాష్ట్ర, / నీసుతుడుత్తగోల, / కొండవలెనుండు గుణమాలముండ దీకను భండనంబున గెల్తురు పాండుసుతులు/ ఉదరమున పూలదండరే కొత్తకుండ" (రేకు-ఒత్తక-ఉండ). అను పూర్వకవి పద్యము ప్రసిద్ధము.

సబుకోర్టు సిరస్తదారు పదవినుండి విరమించిన పిమ్మట గతించిన మూడు సంవత్సరములలో నేను పూరించిన సమస్య లలో నొక శతమును నిందు బొందుపఱచుచున్నాను. ఇందు లోని యుచితానుచితములను సహృదయముతో తెలియ జేసిన మిత్రులు విద్వత్కవి డాక్టరు టి. ఆర్. శర్మగారికి కృతజ్ఞుడను. ఇందు కొన్ని పూరణలు రేడియోలో సరస వినోదినిలో ప్రసారిత గావింపబడినవి. రసజ్ఞులను నిందలి తప్పుల వదలి యొప్పుల గ్రహింప ప్రార్థించుచున్నాను.

...

1. రేడియోలో చదువబడిన పూరణలు 1
2. రేడియోలో నీయబడిన సమస్యలపూరణలు 12
3. ఇతర పూరణలు 29

నరసరావుపేట
1-7-67

రావిపాటి లక్ష్మీనారాయణ
గ్రంథకర్త.

శ్రీ

పండితాభిప్రాయము.

(కవిసామ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు)

భారతగర్భ రామాయణకర్తలు శ్రీ రావిపాటి లక్ష్మీనారాయణగారు కొన్ని సమస్యలను పూర్తిచేసిన యీ గ్రంథమందందు చూచితిని. బాలురు ఆంధ్ర భాషయందు మమకారము సంపాదించుకొనుటకు అన్వయము తెలుగులో పొందించుకొనుటకు సమస్యలు చాల లాభపడును. ఊహను వృద్ధిచేయును.

ఈ గ్రంథము చాల ఉత్తమమయినది. శ్రీ లక్ష్మీనారాయణకవిగారికి పరమేశ్వరుఁ డాయురారోగ్యసంపద లిచ్చుగాక.

విశ్వనాథ సత్యనారాయణ,
18—5—67,
బెజవాడ.

విద్వచ్ఛిరోమణి.
మద్దులపల్లి సత్యనారాయణశాస్త్రి.
ఆంధ్రాధ్యాపకుఁడు.
యస్. యస్. యన్. కళాశాల.
నరసరావుపేట.

సత్యవాణి

శ్రీ రావిపాటి లక్ష్మీనారాయణగారు కేవల నిరాడంబరకవి. అంతర్ముఖవ్యక్తి. అకృత్రిమములైన ప్రసన్నతా - నిరహంకారతా-వినీతతలు వీరి కాజన్మసిద్ధములు. అవి అంతర్విలీనత్రిపుండ్రములవలె వీరి వదనమున కొక సాత్వికాలంకారతను చేకూర్చుచున్నవి. అని నేను వీరిని చూచినపుడెల్ల దలంచుచుందును.

ఇట్టి ప్రసన్నగుప్తకవియగు నీ లక్ష్మీనారాయణగారిని దాని యర్హతఁ దెలిసి మద్రపురీయ విశ్వవిద్యాలయము వారిచే 'విద్వాన్' పాఠ్యపుస్తకముగా నిర్ణయింపఁబడిన వీరి "భారతగర్భరామాయణ" మను నొక యుద్గ్రంథము బహిర్ముఖులఁ గావించినది. గురు-శిష్య సముదయ మేధాసువర్ణమున కా కాలములో నికషోపలమై చెన్నారిన యా గ్రంథరాజమును గూర్చి నేనిట వివరింపఁ బనిలేదు. అయ్యది వీరి కూలంకషమైన శబ్దార్థవ్యుత్పత్తులకు నిదర్శనము.

వీరి 'సర్వేశ్వర శతకము' బహువిషయవివరణ పూర్వకముగా భక్తిజ్ఞాన వైరాగ్య ప్రబోధకమై వివేకులకు నిత్యపఠనీయ మగుటయేగాక పరిణత వయసులో పరిణతి చెందిన వీరి యంతఃకరణములోని యాముష్మిక ఫలాభికాంక్షను వెలువరించుచు గణనీయమై వీరి సుగుణగణనీయతను జాటుచున్నది.

ఇక నీ 'సమస్యా-పూరణము'అను గ్రంథము. వీరి నవనవోన్మేషశాలినియైన ప్రతిభా సంపదకుఁదార్కాణ మనుటలో సందియము లేదు. సమస్యలు సాధారణముగా వికట-విరుద్ధ-క్లిష్టా-సంభావ్యార్థములుగాఁ దోచుచుండును. అట్టి వానిని సంగతార్థములుగా మలచుకొని, పద్యపూరణము గావించి, పిండీకృత వాక్యార్థముచు సద్భావముతో సంతరించుట విలక్షణప్రతిభాకార్యమనుట కే సహృదయుఁడును వెనుకాడఁడు.

రసాత్మకవాక్యమే కావ్యము. రమణీయార్థకశబ్దమే కావ్యము. అను నాలంకారిక శిఖామణుల సిద్ధాంతముల దృష్ట్యా సరసభావనిర్భరమై, చమత్కృతిసంధాయకమై, సంపూరితసమస్యాకమైన ఇందలి యొక్కొక్క పద్యము నొక్కొక కావ్యమనుట యతిశయోక్తికాదు. ఇట్లు కావ్యత్వ ముగల యిందలి పద్యము లొకదాని కొకటి సంబంధము లేక వేర్వేఱుగనే యున్నవికదా!. అందున నివి ముక్తకములు.

ఇట్టి ముక్తకములతో నొప్పారు నీ చిన్నిపొత్తము ఆంధ్ర వాఙ్మయ మందలి కావ్యశాఖలో ఉత్తమమగు ముక్తక కావ్యమై హృద్యమై నేడు సరసులగు పాఠకులకు క్రొమ్మావి పండువలె సాక్షాత్కరించుట కౌతుకాధాయకము.

ఇందలి రమ్యమైన సమస్యలను, తత్పూరణములను చదివిన కవితాకుతూహలులకు కావ్యవిచ్ఛిత్తి - రసానంద ములు గలుగుటయేగాక, బహుముఖ భావనాబలమును, మేధాసంపత్తియు, బెంపొంది సమస్యాపూరణదక్షతయుఁ జేకూరఁగలదని నా విశ్వాసము.

"సరస్వతీ శ్రుతిమహతాం మహీయతామ్"

మద్దులపల్లి సత్యనారాయణశాస్త్రి.

9—2—1967.

రేడియోలో జదువబడిన పూరణలు

సమస్య. కంటిని గంకణమ్ము తిలకమ్ము గరమ్ము
నలంకరించెదున్.

పూరణ. ఉ॥ జంటగుచున్ వధూవరులు చక్క ధరించిరి
కంకణంబులన్। గంటిరె వారి పెండ్లి తిలకంబుల సొరసి మెచ్చి
గొంకక క్రా। ల్గంటి వచించె నీ వరునికంటెను బెండిలి
కూతురైన. వా। ల్గంటిని గంకణమ్ము తిలకమ్ము గరమ్ము।
నలంకరించెదున్॥ 1

సమస్య. ప్రవరుంగాంచి వరూధినీముఖము విధ్వంసంబు
గాకేమగున్.

పూరణ మ॥ రవివంశోద్భవుడైన రాఘవుపయిన్ రాత్రిం
చరుల్ భీషణా। రవముల్ సేసిరి తచ్చతుర్దశ సహస్రంబౌ
మహాసేనవే। గవిసెన్ దైత్యవరూధినుల్ విఱిగి స్వర్గంబందె
సూర్యాన్వయ। ప్రవరుంగాంచి వరూధినీముఖము విధ్వంసంబు
గాకేమగున్॥ 2

సమస్య. మధురాయత్త విరక్తచిత్తమిది మా మర్యాద
గాపాడునా.

పూరణ మ॥ మధురన్ నాగమనీడు ద్రోహమతితో తన్మా
భర్తనంచాడు దద్విధముం దత్సుతు డాలకించె, బిత్రపై
ప్రేమాన్వితుండై ననున్। బ్రధనంబుం బొనరింప దానయి చనెన్
రాడ్భక్తిలో నన్గనెన్। మధురాయత్త విరక్తచిత్తమిది
మా మర్యాద గాపాడునా॥ 3

సమస్య. అర్ధాంగీకృతి వ్యర్థమై చనియె లంకాధ్యక్షు
మానోద్ధతిన్.

పూరణ. శా॥ మూర్ధంబూపుచు వాలి తారకు ననెన్ బూబోఁడి. యే రావణున్,। వర్ధిల్లంగనుఁగోరి స్నేహపుగృతిన్ సల్పంగ దైత్యేభ్యుఁడున్। వార్ధింబోలినస్పర్ధ మానముఁగ నన్ వంచింప బూనెంగదే। యర్ధాంగీ, కృతి వ్యర్థమైచనియె లంకాధ్యక్షు
మానోద్ధతిన్॥ 4

సమస్య. లక్ష్మీమాధవ సింహవాహనల వాల్లభ్యంబు
సంభావ్యమా.

పూరణ శా॥ లక్ష్మింగన్గొని సుందరేశ్వరుడు నీలాగున్ వచించెం గడున్। యక్ష్మఘ్నిన్ మఱపించు దీపియెద మీనాక్షిం బరాశక్తిహై।మక్ష్మాభృత్సుత సోదర ప్రియముతో మాభర్త నాకిచ్చెనో। లక్ష్మి,మాధవ సింహవాహనల వాల్ల
భ్యంబు సంభావ్యమా॥ 5

(యక్ష్మఘ్ని – ద్రాక్షపండు)

సమస్య. పక్షంబుల్ క్షణచంచలంబులగు విద్వద్రాజ
కూటంబులన్.

పూరణ శా॥ దక్షత్వంబున రామలింగకవి తొల్లన్ శైవమందుండి త। త్పక్షంబున్ విడివైష్ణవంబుగొని యంతన్ రామకృష్ణాఖ్యగ్ణ్యస్తక్షోణీశ సభాంగణంబునను రాణించెందె నత్యంతమున్। పక్షంబుల్ క్షణచంచలంబులగు విద్వద్రాజ
కూటంబులన్॥ 6

సమస్య. కన్యకు నేడు కన్నులట కల్పకవల్లికి గన్నతల్లికిన్.

పూరణ ఉ॥ మాన్యత రెండునేత్రముల మాత్రమునం గృప జూచునట్టి స। ద్ధన్య కుటుంబయుక్తయయి, తాగడు జల్లగ లోక మెల్లసా॥ జన్యత జూచునట్టి యెడ, శర్వగణాధిపయుక్త శైల రా॥ ట్కన్యకు నేడుకన్నులట, కల్పకవల్లికి గన్నతల్లికిన్॥

(శివునకు మూడు, వినాయకునకు రెండు, పార్వతికి రెండు మొత్త మేడుకన్నులు.)

సమస్య. గురువారపు చూపుజూచె గోమలి విభునిన్.

పూరణ కం॥ సురపుష్పకారణంబుగ
నురుకోపము గనిన సత్య నోదార్చుటకై
హరి వచ్చె, విస్ఫులింగో
ద్గురువారపు చూపుజూచె గోమలి విభునిన్. 8

(గురువారము=గొప్పగుంపు)

సమస్య. శంకరుండువద్దు మాకుశాంతి కావలెన్ సదా.

పూరణ (సుగంధివృత్తము) వంకనేదొ చూపి ప్రక్కవారిపైకి
దూకుచున్। శంక లేక భీకరాణుశక్తివృద్ధి చేయుచున్।
గొంకకెప్డు సైనికాళి గూర్చుచుండు లోకనా
శంకరుండు వద్దుమాకు శాంతికావలెన్ సదా. 9

సమస్య. నందస్వాంతము చందమామ గనియెన్ నందవ్రజ
శ్రేణిపై.

పూరణ శా॥ బృందారణ్యమహీజమధ్యమహితోర్వీం
దన్ను గోపాంగనా।బృందం బర్మిలిగొల్వ రాసమును సల్పెన్
దేవతల్ మెచ్చరా। కేందుజ్యోత్స్నను నందనందనుడు,తద్ద్రష్టృత్వ
ణోత్సాహజా। నందస్వాంతము చందమామ గనియెన్
నందవ్రజశ్రేణిపై॥ 10

సమస్య. దారము చెంత నుండినను ద్రాచుకు గల్గునె
సౌమనస్యముల్.

పూరణ ఉ॥ సారసుగంధ శీతలము చందనవృక్షము నొద్దనున్న
నా। హారము పాలెనైన, శిరమందు నమూల్యమణిన్।
వహించినన్। గారముతో దనుందొడవుగా ధరియించిన
దైవ మర్థిమం। దారము చెంతనుండినను ద్రాచుకు గల్గునె
సౌమనస్యముల్॥ 11

సమస్య. దత్తపది: విభవ, విక్రమ, బహుధాన్య, దుందుభి,
ఇవి సంవత్సరముల పేర్లు. నిరిష్టార్థముగాకుండ
పూరించునది.

పూరణ చం॥ అవనిజతో మహావిభవ మారగ విక్రమశాలి
యైన రా। ఘువు డభిషిక్తుడయ్యె బురి, గారముతో జతురబ్ధి
వారితో,। నవబహుధాన్యసంపద దనర్ప, విభీషణ
సోదరార్కజుల్। పవనసుతుండు గొల్వగ దివౌకసదుందుభి
మ్రోయుచుండగన్॥ 12

సమస్య. కలతో వైరముదప్పదా మనకు భాగ్యప్రాప్తికై
సోదరుల్.

పూరణ మ॥ విలసద్భారతభూమిసోదరునితో వేర్పడ్డ
తమ్ముం డాగిన్। బొలిమేరందు దురాక్రమించి ఘనతో
బోరాడగా బూనె, మి। కిర్లి సామంబున జెప్పినన్ వినడు
పాకిస్తాన్ ప్రభుత్వంపు మూ। కలఁతో వైరము దప్పదా మనకు
భాగ్యప్రాప్తికై సోదరుల్॥ 13

సమస్య. సగము గుర్తుకువచ్చిన స్వప్నమయ్యె.

పూరణ గీ॥ అలరి లాలించి పెంచిన యమ్మ కౌఁగిలి
గేరుచాడిన బాల్యంపు క్రీడయెల్ల
గాలగతి కొంత మఱచిన కారణమున
సగము గుర్తుకువచ్చిన స్వప్నమయ్యె. 14

సమస్య. దత్తపది: దుందుభి, దుర్మతి, విరోధి, సర్వజిత్తు,
ఇవి సంవత్సరముల పేర్లు. నిర్దిష్టార్థము రాకుండ
దేశభక్తి పరముగా పూరించునది.

పూరణ గీ। విజయ దుందుభినాదముల్ వెలయుగాత,
దుర్మతిదురాక్రమణములు తొలగుగాత,
కరువనావృష్టిపోవుత, ఖలవిరోధి
సర్వజిత్తనుకీర్తి దేశంబు గనుత. 15

సమస్య. శ్రీ లాల్‌బహాదూరుశాస్త్రి స్వర్గస్థుడైన వారమున
నిచ్చిన సమస్య. "హారముఁ గోసమై మన మహర్నిశ
ముం గృషిసేయఁగావలెన్".

పూరణ ఉ॥ సారయశోధనుండు మనశాస్త్రి దివంగతుఁడైన
లోటెటుల్ దీరదదట్టులుండగ, విదేశముపై మనమెప్పు
డిండి కాధారపడం బ్రమాదమగు, దద్విధమారసి దేశరక్ష కా
హారముఁ గోసమై మన మహర్నిశముం గృషిసేయఁగావలెన్॥ 16

సమస్య. శాంతికొఱకైన మనదీక్ష సర్వరక్ష.

పూరణ. గీ॥ శాంతి సహజీవన విధాన సౌమనస్య
భిక్ష, నిఖిలక్షమాజనాపేక్ష, రహిత
కక్ష, ధైర్యకుమార్గనిపరీక్ష, విశ్వ
శాంతికొఱకైన మనదీక్ష సర్వరక్ష. 17

సమస్య. సుభిక్షభారతాన శాంతి శోభిలున్ మనోజ్ఞమై

పూరణ (పంచచామరము) శుభప్రద స్వయంసమృద్ధి
శోభిలన్ బరిశ్రమల్ విభాసిలంగ దేశరక్ష వృద్ధి గాంచి
భారతీయభాగ్యదాత గాంధి కోరినట్టి రామరాజ్యమై
సుభిక్షభారతాన శాంతి శోభిలున్ మనోజ్ఞమై॥ 18

సమస్య. పంచక చక్రవర్తులకు బాపము పండెడిరోజువచ్చెడిన్

పూరణ ఉ॥ అంచిత సంధిసేయ జనునప్డు పరాభవఖిన్న
కృష్ణకి। ట్లంచు వచించె శౌరి, ఖలులైన సుయోధనముఖ్యు
లెప్పుడున్। మంచి గ్రహింపబోవరు, రణం బనివార్యము
రేపొ, మాపొ యా। పంచకచక్రవర్తులకు బాపము పండెడి
రోజు వచ్చెడిన్ 19

సమస్య. లతలు పోవలె భారత క్షితితలమున.

పూరణ గీ। లతలు ఫలశాకవృక్షముల్ సస్యమంజు
లతలు కావలె, దేశసంరక్షణోజ్వ
లతలు రావలె, వెస నోగిరపుగోఅత క
లతలు పోవలె భారత క్షితితలమున 20

సమస్య. దత్తపది:-మూడు, ఆఱు, ఏడు పది సంఖ్యావాచక
ములు. నిర్ణీతార్థము రాకుండ భారతార్థముగా
పూరించునది.

పూరణ. గీ॥ సంజయుండనె ధృతరాష్ట్ర సంధిసెడిన
గీడు మూడు నీ సుతులకు క్షేమమాఱు,
పాండవుల కేడుగడ మాధవుండు గాన
వారు పదిలమ్ము సుమ్ము ధ్రువమ్ము నమ్ము 21

సమస్య. సుధ పంటలుపండ ప్రజల శోభలు దీటుచ్.

పూరణ. కం॥ ప్రథ నాగార్జునసాగర
సుధ లీవత్సరమెపాటి శోభల్ నానా
విధముల ఫలించి యాంధ్రవ
సుధ పంటలు పండ ప్రజల శోభలు దీటుచ్. 22

సమస్య. మొయిలు పైపైన బులకలు భూమిపైన.

పూరణ గీ॥ బయలుపై మేఘములు గ్రమ్మి వాన గురియ
సస్యతృణలతాదులు పుట్టి జగతి పులక
రించినట్లుండె నపుడు గన్పించె నిట్లు
మొయిలు పైపైన బులకలు భూమిపైన 23

సమస్య. గ్రామములో సింహమగుచు గదలగవలయున్

పూరణ. కం॥ కామింతు మెపుడు శాంతినె
వామనముల కాని పరులు మాపై బడుచో
భీమోగ్రామంబగు సం
గ్రామములో సింహమగుచు గదలగ వలయున్ 24

సమస్య. ప్రజలు కర్తలు భోక్తలు ప్రగతి కెపుడు

పూరణ. గీ॥ పంచవర్షప్రణాళికల్ ప్రజలు దమకు
దామె ఘటియించు కొంచు స్వాతంత్ర్యముగను
వ్యవహరింప వీలగు ప్రజాస్వామ్య మందు
ప్రజలు కర్తలు భోక్తలు ప్రగతి కెపుడు. 25

సమస్య. వరసనాట్యము దప్పదు బ్రదుకులోన

పూరణ. గీ॥ జీవితము కష్టసుఖముల చేరిక సుమి,
ద్వంద్వముల నోర్చి ముందుకు దరలవలయు,
మసలవలె స్థితప్రజ్ఞుడై, మనుజునకు న
వరసనాట్యము దప్పదు బ్రదుకులోన... 26

సమస్య. దత్తపది :- కథ వథ, స్వగము, వరము నిర్ణీతార్థము రాకుండ రామాయణపరముగా పూరించునది.

పూరణ. గీ॥ అవధరింపుము లంక ధరాత్మజ గని
రామ, వనమును బెకలించి, రాక్షసులను
బవరమున నేల గూల్చి రావణుని గాంచి
భాస్వరముగ దద్పురి గాల్చి వచ్చినాడ... 27

సమస్య. నీతినిజాయితీలుగల నేతలనెన్నికచేయగా దగున్.

పూరణ. ఉ॥ జాతిసమైక్యతల్ గలిగి స్వార్థముగన్గొని దేశభక్తులన్
రాతిరియుం బవల్ కరము రక్తి బ్రజార్థము సేవ నాపరం
జ్యోతియె సాక్షిగా సలుపు నుత్తములైన పరోపకారులన్
నీతినిజాయితీలు గల నేతల నెన్నికచేయగా దగున్ 28

సమస్య. దత్తపది :- శిరము, తరము, వరము, కరము, నిర్ణీతార్థము రాకుండ భారతార్థముగా పూరించునది.

పూరణ. కం॥ కురుసంగ్రామంబున భీ
కరముగ భీష్ముండు బదునొక దినములు మహా
త్రగముగ బవరము సల్పి శి
శిరమున నేకాదశి దివి జేరె నమలుడై 29

సమస్య. శ్రమించి మించువారలే పరాక్రమించు వారలుగా

పూరణ. పంచచామరము. సమంచితైకమత్యమెంచి, సంచరించుచుం బురో
గమించుచుం బరిశ్రమాళి గల్గ పంటలెచ్చ వి
శ్రమించకే శ్రమించునాకిశానులున్ జవానులుగా
శ్రమించి మించువారలే పరాక్రమించు వారలుగా 30

సమస్య. పాదుకలకు భక్తిపరులు పట్టము కట్టిరి.

పూరణ. కం॥ మోదమున భరతుడగ్రజు
పాదుకలను దెచ్చి, భక్తిభావముతోడన్
గాదిలి, నతు లొనరుప ద
త్పాదుకలకు భక్తిపరులు, పట్టము కట్టిరి 31

సమస్య. సంతరాత్రులు జనులకు సౌఖ్యదములు

పూరణ. గీ॥ వృక్షతతి పల్లవించు, పుష్పించు మల్లె
పూవులు సువాసనల్ జిమ్మ, మావిజివురు
ఒనుచు కోయిలల్ పాడెడి దీయగను, వ
సంతరాత్రులు జనులకు సౌఖ్యదములు 32

సమస్య. దైవాధీనములు హెచ్చు తగ్గులు జగతిన్

పూరణ కం॥ భూవిభులనెల్ల పాండు
క్ష్మావల్లభసుతులు గెల్చి సల్పిరి మఖ మా
పై విరటు గొల్చి రక్కట
దైవాధీనములు హెచ్చు తగ్గులు జగతిన్. 33



రేడియోలో నీయబడిన సమస్యలు

సమస్య. దండము లెక్కవెట్టి సరదార్ల నెదిర్చిరి
శాంతి సైనికుల్.

పూరణ. ఉ॥ వండిరి శాంతి సైనికులు వాగ్ధుల యుష్పుచు
వెక్క చోటులన్ । దండు గదల్చి యాంగ్ల సరదారులు
నైశమ రా, నహింసమే । కాండముత్రై తసర్పగను గాంధి
వచించిన రీతి శాంతికో । దండము లెక్కవెట్టి సరదార్ల
నెదిర్చిరి శాంతి సైనికుల్॥ 1

సమస్య. విష్ణుబ్రహ్మ మహేశ్వరుల్ దిరిగిరో విశ్వాంత
రిక్షంబులో

పూరణ. శా॥ జిష్ణుత్వంపు నుపగ్రహంబున జయశ్రీగూడ
రష్యన్లు రో । చిష్ణుల్ మువ్వలు శాస్త్రవేత్తయు భిషక్ శిల్పుల్
ధరం జుట్టి రీ । తోష్ణాదిత్య విశేషముల్ గనుటకై వ్యోమంబు
నం దిర్గ రే । విష్ణు బ్రహ్మ మహేశ్వరుల్ దిరిగిరో విశ్వాంత
రిక్షంబులో ॥ 2

సమస్య. కాకుల్ కోకిల లేకమై యెదిరిపక్షంబుం బరీక్షించెడిన్.

పూరణ. శా॥ వోకళ్లప్పు విభేదముండు నాకాకమ్యూనిస్టు
కాంగ్రెస్సులున్ । పీకన్ శత్రులు వారిభూమిపయి దండెత్తంగ
భేదక్రియా । నీకంబున్ విడనాడి వెన్కకును జైనీయుల్
సనంజేయు రే । కాకుల్ కోకిలలేకమై యెదిరిపక్షంబుం బరీ
క్షించెడిన్ ॥ 3

సమస్య. కంటిని గంకణమ్ముఁ దిలకమ్ముఁ గరమ్ముఁ నలంక
రించెడున్.

పూరణ ఉ॥ ఒంటరి యూచు గంకణము నొడ్డున నుంచి సరో
వరాన వా । ల్గంటి మునుకన్ గ్రుంక నొక కాకము దానిని
గొంచు బోయె నా । వ్వెంటనె దగ్గఱౌ తిలకవృక్షముపై నిడ
దన్వి యిట్లనెన్ । కంటిని గంకణమ్ముఁ దిలకమ్ముఁ గరమ్ముఁ
నలంకరించెడిన్ ॥ 4

మఱియొక పూరణ. ఉ॥ అంటిన లేమి బోతనయు నన్యులబోధ
నరాంకితంబు చే । గొంటికొనంగ నాత్మ గమకింపగ ఫాలము
చేత బూని పె । న్వెంటనె వాణి యేడ్చుచగుపించె, సరస్వతి
కష్ట డెంతయున్ । గంటిని గంకణమ్ముఁ దిలకమ్ముఁ గరమ్ముఁ
నలంకరించెడిన్ ॥ 5

(కంటియందు నీటిబిందువును, అంటుటచే చేతియందు
బొట్టుండెను).

సమస్య. ప్రవరుం గోరె వరూధినీముఖము విధ్వంసంబు గాకే
మగున్.

పూరణ. మ॥ ప్రవరుం గోరి కనెన్ వరూధిని యపారంబౌ తిర
స్కార మా । నవలం గోరి తిరస్కృతిం గనిన గంధర్వుండు
డాసెన్ సతిన్ । బ్రవరాకారము బూని, కాని నిజరూపం బూ
నుచో దత్సర । ప్రవరుం గాంచి వరూధినీముఖము విధ్వం
సంబు గాకేమగున్ ॥ 6

సమస్య. కాసరమా వికస్వరవికారము జూపి సరాగమందువా

పూరణ. ఉ॥ త్రోసిగుహోపలంబు చని ద్రోహిగ దమ్ముని నెంచి
కోపముం। జేసెను వాలి, యర్కజుడు నీయెడ బ్రేముడి లేక
కాదనెన్ । దా సకలంబు నెప్పె; విని నమ్మక తిట్టుచు వాలి
యిట్లనెఁ। కాసరమా, వికస్వరవికారమ్ముజూపి సరాగ
మందువా । 7

(కాసరము=దున్నపోతు)

సమస్య. అరాంగీకృతి వ్యర్థమై చనియె లంకాధ్యక్షు
మానోద్ధతిఁ.

పూరణ. శా॥ వార్ధుల్ మ్రోసినకీతి యార్చుచు గపుల్
వ్యాపించి మండోదరిన్ । మూర్ధంబుం దన మ్రోలవీడ్చిరపుడా
పూబోడి రాత్రించరుల్ । వర్ధిల్లంగను సీత నీయుమనుచుం
వాక్రుచ్చె నీరీతి నీ। యర్ధాంగీకృతి వ్యర్థమైచనియె, లంకా
ధ్యక్షు, మానోద్ధతిన్ ॥ 8

సమస్య. లక్ష్మీమాధవ సింహవాహనల వాల్లభ్యంబు
సంభావ్యమా.

పూరణ. శా॥ యక్షమ్మఘ్నిం దులదూగు స్వాదుమతితో
నర్పించినం జాలు స్వ। ర్ణక్ష్మాభృత్తును గాని మట్టినయినం
బ్రహ్మాండమంతైననున్ । సూక్ష్మంబైనను నీయ, శ్రీని మను
పున్ శోభం బ్రసాదించు నీ। లక్ష్మీమాధవ సింహవాహనల
వాల్లభ్యంబు సంభావ్యమా ॥ 9

సమస్య. క్రాంతిగమించె గాలగతి గ్రమ్మఱ సూర్యశశాంక తారకల్.

పూరణ. ఉ॥ వంత యడంగ నెల్లెడల బాడియు బంటయు గొబ్బియాటలున్। వింతగు క్రొమ్ముగ్గు లల్లురకు వేడ్కగు పండుగ వెండివచ్చెగా। ఎంతయు రాశ్యరంబు భ్రమియించెను గుమ్మర సారెబోలి సం। క్రాంతి గమించె గాలగతి గ్రమ్మఱ సూర్య శశాంకతారకల్ ॥ 10

సమస్య. ఆకులపాటు గాంచి యిపు డాకులపాటెనయంగ నేటికిన్.

పూరణ. ఉ॥ లోకములోన గొంద ఱబలుల్ మరణంబన భీతి జెందరే। యాకులు పండి రాలిపడునట్లు మనుష్యులు పండి వృద్ధులై। నాకము జేరుచుండుటలు నైజము, చావెపుడైన దప్పనే। యాకులపాటుగాంచి మనమాకుల పాటెనయంగ నేటికిన్ ॥ 11

సమస్య. మధురాయత్త విరక్తచిత్తమిది మామర్యాద గాపాడునా.

పూరణ. మ॥ మధురంబోవగ సిద్ధమయ్యె మనలక్షమన్నింప డస్మన్మనో। రథముల్ నిండవటంచు గోపవనితావ్రాతం బాగింబల్కెం దా। మధికప్రేమ జరింప కృష్ణుడటుగాకంచదివ్వ రక్తిం గనెగా। మధురాయత్తవిరక్తచిత్త మిది మామర్యాద గాపాడునా ॥ 12

సమస్య. మాన్యుండే పరిపాలకుండయిన స్వామ్యంబుల్
ప్రజాపాళివా.

పూరణ. శా॥ ధన్యాత్ముల్ మగధక్షమాపతులు విద్వద్వంది
తుల్ మార్యరా। జన్ముల్ సజ్జను లెన్న గ్రామముల బంచా
యత్సభల్ నిల్పి న్యా। యాన్యాయంబుల గ్రామపాలనపు
స్వామ్యంబీయరే వానికిన్। మాన్యుండే పరిపాలకుండయిన
స్వామ్యంబుల్ ప్రజాపాళివా॥ 13

సమస్య. తలపై పక్షము లుంచి గీడ్వఱచువత్సల్, దేశ
సౌభాగ్యమున్.

పూరణ. మ॥ తలలుంగూడని కొన్నిపత్రికల వ్రాతల్ సూచి
భాషాసమ। స్యలల్లేరేప, గడుం బ్రజాధనపునష్టంబెంతో
వాటిల్లు జే। యువ్వల విద్యార్థులు సేయరే, తలచిరే, యుద్రే
శముం గొల్వరా। తలపై పక్షములుంచి గీడ్వఱచువత్సల్
దేశసౌభాగ్యముల్॥ 14

సమస్య. స్తవమ్ముల్ మార్చంగా జరుగవుకథల్ స్వాంత
నములన్.

పూరణ (శిఖరిణీవృత్తము) అవశ్యంబుక్ష్వేంద్రుం డనుప, జని
యత్యంతమగు గా। రవమ్ముం గూడన్ ధర్మజుని గుశలప్రశ్న
లడిగెన్। స్తవమ్మొం జేసెన్ సంజయుడు, వినిచెన్ ఘ్మాపునుడి
వా। స్తవమ్మున్ మార్చంగా జరుగవుకథల్ స్వాంతనములన్॥

సమస్య. దత్తపది:- తోడి, శ్రీ, వరాళి, కల్యాణి. ఇవి రాగముల పేర్లు. నిర్ణీతార్థము రాకుండ సీతాకల్యాణ పరముగా పూరించునది.

పూరణ. గీ॥ భయము ధైర్యముతోడిగ వదలి లక్ష్య
రీతి బల్మితో మిశ్రీకరించి పెనగి
భూవరాళి వీగిచనె; రాముడు శివు విలు
విఱిచి కల్యాణి సీతను పెండ్లియాడె. 16

సమస్య. మలతో యుద్ధము దప్పదెప్పుడును గామ్యప్రాప్తికై సోదరుల్.

పూరణ. మ॥ అలఘుల్ పాండవసోదరుల్ గహనవాసాంతంబు
నన్ వారిభూ। ముల నిమ్మంచడుగన్ సుయోధనుడు దుర్బు
ద్ధిన్ వినడంచు స। ద్విలసన్మాన్యుడు నందనందనుడు సెప్పెన్
రుక్మిణీసత్యభా। మలతో యుద్ధము దప్పదెప్పుడును గామ్య
ప్రాప్తికై సోదరుల్॥ 17

సమస్య. దత్తపది:- పునర్వసు, భరణి, స్వాతి, మూల, నక్షత్రముల పేర్లు. నిర్దిష్టార్థము రాకుండ దేశసౌభాగ్యమును ప్రబోధించునది.

పూరణ. చం॥ ధరణియగుం బునర్వసుయుతంబుగ, క్షేత్రము శాలి సస్యసం। భరణియగుం, దటాకములు స్వాతిశయంబున స్వాదువారితో। బరగును, మూలలన్నిటను బాడియుబంటలు గల్గు, వార్ధి దిక్కరుగకనందికొండజల మాంధ్రవసుంధరమీద బాఱగన్ ॥ 18

సమస్య. దత్తపది;- శ్రీముఖ, భావ, యువ, ధాత, సంవత్సరముల పేర్లు. నిర్దిష్టార్థము రాకుండ భారతార్థముగా బూరించునది.

పూరణ. గీ॥ శ్రీముఖప్రసన్నుడు యుధిష్ఠిరుడు పవన
సూనపార్థమాద్రేయులు సుస్వభావ
యువతి పాంచాలి గొల్వుండి కౌరులపంచ,
ధాత్రవాతను దాటంగ దరము గాదు. 19

సమస్య. రవ మేమాత్రము జాఱినన్ విజయవిక్రాంతుల్ ప్రకాశించునే.

పూరణ. మ॥ ప్రవణీయంబుగ భారతోర్వి జయముల్ సాధించె శౌర్యంబు మా। నవతన్ బాక్ప్రజపట్ల జూపె, గను శాంతం బెల్లెడన్ సంధినిన్। మిపులం గోరెడి, నైననున్ షరతు లంగీకారమా పట్ల గా। రవ మేమాత్రముజాఱినన్ విజయవిక్రాంతుల్ ప్రకాశించునే॥ 20

సమస్య. మేషం, మకరం, రాసులు. ధనం, ధాన్యం, సంపద. నిర్దిష్టార్థము రాకుండ రామాయణార్థముగ బూరించునది.

పూరణ. గీ॥ రహి నిమేషంబు వామకరంబున విలు
నిలిపి, స్త్రీవధాఘంబు నెన్నియును దాట
కను శరాగ్నికి నింధనంబు నొనరించె
గురునిమాట ప్రాధాన్యంబుగ రఘువరుడు. 21

సమస్య. ధాన్యము కావలెన్ మనకు ధన్యముకావలె జాతి సోదరుల్.

పూరణ. ఉ॥ అన్యవిచారముల్ కులమతాదుల నెన్నక వర్గ
భేదముల్। శూన్యము జేయు డెన్నటికి జూడకు డాత్మబలంబు
పెంపె, సా। జన్యత నైకమత్యమును జాత్యభివృద్ధియు దేశ
భక్తి ప్రా। ధాన్యము కావలెన్ మనకు ధన్యము కావలె
జాతిసోదరుల్॥ 22

సమస్య. వరాలు గెల్చుకొన్నవారి ప్రౌఢి యెంత తీవ్రమో.

పూరణ. (పంచచామరము) పరాక్రమించి బీజపూర్ణవాబు
కోటలన్నియున్। బిరాన గైకొనెన్ శివాజి, పీకతోడ సింహ
ఘడ్। హరించి వే స్వతంత్రసిద్ధినందె, యుద్ధమందు స్థా।
వరాలు గెల్చుకొన్నవారి ప్రౌఢి యెంత తీవ్రమో॥ 23

సమస్య. నవచైతన్యసమైక్యతల్ మనకు సంధానించు నైశ్వర్యముల్.

పూరణ. మ॥ స్తవనీయ ప్రతిమానసాహసపటుత్వం బొప్ప
సైన్యంబులా । హవముంజేయు. లసద్విధేయతను బ్రాజ్ఞాజ్ఞల్
దలం దాల్చుచున్ । యువకాళుల్ పని సల్పగా, నిఖిలపక్షో
పేతముల్ సర్వమా । నవచైతన్యసమైక్యతల్ మనకు
సంధానించు నైశ్వర్యముల్ ॥ 24

సమస్య. గ్రహణంబున్ విడలించి భారతప్రజావ్రాతంబు
మేలందుతన్.

పూరణ. మ॥ గ్రహణంబందున రాహుకేతువులు గ్రమింగంగా
నభోవీథికన్ । తుహినాంశుండు బహిర్గమించి యురుచేతో
మోదపూర్ణ ప్రభా । సహితుండై వెలుగొందు చుండునటు
లన్ చైనాగ్రహ గ్రస్తమా । గ్రహణంబున్ విడలించి
భారతప్రజావ్రాతంబు మేలందుతన్ ॥ 25

సమస్య. (పరాభవసంవత్సరాదిన నిచ్చినది) దోషకాల
మొసంగు సంతోషగరిమ.

పూరణ గీ పరపరాభవపర, పరాభవ యుగాది
భూతపతిగుడిం బంచాంగమును విని శివ
హర హరా యంచు స్తుతియింప ననువయిన ప్ర
దోషకాల మొసంగు సంతోష గరిమ ॥ 26

సమస్య. నాపతి మాటినన్ జయము నాట్యమొనర్చు
వంచకావనిన్.

పూరణ. ఉ॥ ఆపగకొన్ను ఘోరముగ నాజి నొనర్చి పడంగ
గౌరవ। భూపతి యాత్మసేన కథకారిగ ద్రోణునిజేసె, నాత
డున్ । భూపతితుండు గాగ గవిపుత్రుని నాథునిసల్పె, గాని,
సే॥ నాపతి మాటినన్ జయము నాత్యమొనర్చునె వాచ
కావనిన్ ॥ 27

సమస్య. తృణ కృషి నిర్విరామముగ సాగవలెన్ మనదేశ
మంతటన్.

పూరణ. చం॥ గుణగహితంబు చైన మనకుం బ్రబల ప్రతి
పక్షమై ప్రతి। తృణమునుగూడ మీద దుముకం గమకించెడి,
సంధి చేసియున్। తృణమును బోలి దానిని నతిక్రమణం బొన
రించు పాకు ర। తృణకృషి నిర్విరామముగ సాగవలెన్
మనదేశ మంతటన్ ॥ 28

సమస్య దత్తపది- వారు, మీరు, తమరు, మేము. ఇవి
సర్వనామములు. విదిష్టార్థము రాకుండ భారతార్థముగా
పూరించునది.

పూరణ. గీ॥ పోరనైంద్రి పూనుచు దెలివారువముల,
బోరె బెన్నదన్ గిమ్మీరువైరి, ఖడ్గ
గతులచేత మరుద్వైద్యసుతులు పోర,
నోడకుండ నీసైన్య మేముండ గలదు. 29

సమస్య. దత్తపది - చేమ, కంద, వంగ, చిక్కుడు. ఇవి
కూరగాయల పేర్లు. నిర్ణీతార్థము రాకుండ దేశభక్తి పరముగా
పూరింపవలెను.

పూరణ. ఉ॥ పొందును నేరువంగవలె, బొర్గు గనక్క వలె బ్రేముచే మహా। నందముతోడ, దేశమ యనన్ నరులా నది మట్టిగాదు సు। మ్మందఱు భేదముల్ మఱచి స్వార్థము మాని తగ్గ చరింపుడీ। కందళితైకమత్యమున గడ్డు సమస్యలమధ్య జిక్కడుగ్ ॥ 29

సమస్య. దత్తపది:- పైడి, వెండి, రాగి, ఉక్కు, ఇవి లోహముల పేర్లు. నిరర్థకము రాకుండ దేశభక్తి పరముగా పూరింపవలెను.

పూరణ. గీ॥ భూతలంబు పైడిగున బోవునట్టి
ట్రాక్టరుల వాడి వరి జొన్న రాగి. పంట
లలరి వెండి వెండిని పండ సలుప వలయు
జీడపుర్వు నుక్కు సమయ జేసి రైతు. 31

సమస్య. అన్నను భర్తగా గొనిన యన్నులమిన్న యదృష్ట రాశియా.

పూరణ. ఉ॥ అన్న నెఱింగి యిట్లు గబురంపెను రుక్మిణి, శౌరికేమరా। య న్నను నెల్లి చైద్య వసుధాధిపుడుం గొననుండె గోరుచే। న న్ననుపిల్తురూప నిను, నన్యు వరింపను. నిన్నె, యెవ్వరే। మన్నను భర్తగా గొనిన యన్నులమిన్న యదృష్ట రాశియా॥ 32

సమస్య. కారులకు బందు గయినదీ తీరు వలన.

పూరణ. గీ॥ అలర ప్రజ సువర్ణ నియంత్రనాజ్ఞ నిపుడు
సడలజేసె ప్రభుత్వంబు జాలవఱకు
మడిసె దన్నిరుద్యోగ సమస్య, స్వర్ణ
కారులకు బండుగయిన దీతీరు వలన. 33

సమస్య. మాలను నీరెండి నిండి మ్రగ్గిరి మనుజుల్.

పూరణ. కం॥ చాలని వాన, నధికవ
ర్షాలను, నీయేట, కొన్ని ప్రముఖపురప్రాం
తాల, నదీతీరగ్రా
మాలను, నీరెండి నిండి మ్రగ్గిరి మనుజుల్. 34

సమస్య. పాటుపడిన వారికెట్లు ఫలితము గల్గున్.

పూరణ. కం॥ పాటవమున విలువిద్యకు
చాటుపడుచు గోవునేసె భానుజు డేమ
ర్పాటున, దినె శాపము, పౌర
పాటుపడిన వారికెట్లు ఫలితము గల్గున్. 35

మఱియొక పూరణ. కం॥ చీటికి మాటికి నే మొగ
మోటము లేకుండ చుట్టముల యిండ్లను నీ
కాటకపు దినములన్ సా
పాటుపడిన వారికెట్లు ఫలితము గల్గున్. 36

సమస్య. నవరాత్రి పూజలు, దసరా శరద్రాత్రులు పరముగా
పూరింపవలెను. రణముల్ పూజలు పండుగల్ వ్రతములున్
ప్రాకామ్య సంసిద్ధికే.

పూరణ. మ॥ ప్రణుతుల్ పూజలు సేసి రంబను సురల్ భక్తిన్
జగద్రక్షకై। రణమందున్ మహిషాసురుం దునుమ; గౌరవ్యాళి
నోడింప ఫ। ల్గుణు డర్థించెను జమ్మి, గొల్చిరి హరిన్ గోపుల్
శరద్రాత్రి, తో। రణముల్ పూజలు పండుగల్ వ్రతములున్
ప్రాకామ్య సంసిద్ధికే॥ 37

సమస్య. మీ పూజలవలన గలుగు మేలు గొలదియే.

పూరణ. కం॥ కాపాడు భారతము నని
యోపిన కొలది నవరాత్రు లొనరించెడి గా
కీ పూజ విజయదశమికే
మీపూజలవలన గలుగు మేలు కొలదియే॥ 38

సమస్య. (దీపావళి కిచ్చినది) పాలు వెలిగి మాడ్చు పంట
రిపుల.

పూరణ. ఆ॥వె। కీటకములు సేయు గీడు పంటలకు, దీ
పావళీనిశీథి బ్రబలు వేడ్క
జనులుగాల్చు బాణసంచ వెల్గించు దీ
పాలు వెలిగి మాడ్చు పంటరిపుల. 39

సమస్య. కరి సింహముమీద నెక్కి కదిసెన్ దనుజున్.

పూరణ. కం॥ సురనాథు దోలి మహిషా
సురుడున్ ముల్లోకములను క్షోభ పఱుపగన్
దురితవినాశంకరి శాం
కరి సింహముమీద నెక్కి కదిసెన్ దనుజున్. 40

సమస్య. వని లంకను గాల్చివైచె బ్రత్యక్షముగన్.

పూరణ. కం॥ విన్నటయె లంక హనుమ గా
ల్చె ననుచు మును, కాని కాలిచెను శాబర్జె
ట్టును బోతరాజిపుడు, పా
వని లంకను గాల్చివైచె బ్రత్యక్షముగన్. 41

(ఇటీవల పాకిస్తానుతో జరిగిన యుద్ధములో, అమెరికావారు పాకిస్తానుకిచ్చిన శాబర్జెట్టు విమానమును పోతరాజను యాంధ్రుడు కూల్చెను)

సమస్య. తర్వాణిందరి చేరి వేడిన మనోధైర్యంబు లాభించదా.

పూరణ. శా॥ గర్వోపేతసుయోధనుండు ద్రుపదక్ష్మాపాత్మ
జామానమున్ । గుర్వీర్ష్యన్ హరియింపబూన సభ గర్ణుండా
త్మలో గుందియున్ । సర్వంబోర్చి దురుక్తులాడెను నృపేష్టం
బుం దలంబోసి, యం । తర్వాణిం దరి చేరి వేడిన మనో
ధైర్యంబు లాభించదా ॥ 42

సమస్య. తాన నియంత్రణము ప్రజకు ధైర్యం బిచ్చున్.

పూరణ. కం। నానాటికి పెంపొందు జ
నానీకముతోడ బంట లధికము మనదే
శానం గల్గమిచే సం
తాననియంత్రణము ప్రజకు ధైర్యం బిచ్చున్. 43

సమస్య. సన్న మగుగాత సుఖము మా జాతి కెపుడు.

పూరణ. గీ॥ అల్లరులు లేక యెం దనైక్యతయు లేక
సమ్మెలును నిరాహారదీక్షలును లేక
లేమి యాహారపు గొఱత లేక సుప్ర
సన్నమగు గాత సుఖము మా జాతి కెపుడు. 44

సమస్య దత్తపది:- రవి, శని, బుధ గురు. అని గ్రహముల పేర్లు. నిర్ణీతార్థము రాకుండ భారతార్థముగా పూరించునది.

పూరణ. గీ॥ ఎన్నికొను మంచడిగె శౌరి యింద్రసుతుని,
నశని పాతమువలె పోరు యాదవులను
వీడి ధీశక్తి గొనుమపార విజయు డింది
రేశు బుధగురువంద్యుని నెన్నికొనియె 45

మఱియొక పూరణ. కం॥ గురుబుధసురసన్నుతు ముర
హరు నశనిధరాభివంద్యు హరిని నరహరిన్
సరవిం బ్రార్థించి యుధి
ష్ఠిరుఁడుం గరిపురికి సంధి సేయగ బంపెన్ 46

(అశనిధర=వజ్రాయుధమును ధరించిన దేవేంద్రుడు)

సమస్య. దయ రేఖలు దోచుచుండె ధవళారుణిమన్.

పూరణ. కం॥ ప్రియ మెసగన్ భాస్వద్వ
ర్ణయుతౌషధియైన ద్రోణనగముం గపిసం
చయము గన, నందు సూర్యో
దయ రేఖలు దోచుచుండె ధవళారుణిమన్. 47

సమస్య, జావళి ముదమొందు సౌఖ్య సంపద లబ్బన్.

పూరణ. కం॥ గోవిందుడు సభన్ గురు
భూవిభు గని పల్కె సంధి పొసగినచో సు
శ్రీ వర్ధిల్లి సకలమను
జావళి ముదమొందు సౌఖ్యసంపద లబ్బన్. 48

సమస్య॥ ధురికిన్ దూరములౌ ప్రసంగములు చేతోమోద
ముం గూర్చునే.

పూరణ. మ॥ కురురా జంపిన సంజయుండు జముకోడ్కం
గాంచి భాగప్రస। క్తి రవం తేనియు తీక యిట్టు లనె, శాం
తింబూను డీ బంధు సం। హారణల్ నెత్తురుకూడు మానుడనె
సారాంశంబు లేనట్టి మా। ధురికిన్ దూరములౌ ప్రసంగ
ములు చేతోమోదముం గూర్చునే। 49

సమస్య. పంచ తంత్రము చిత్రస్వభావ మరయ.

పూరణ గీ॥ కారున షికారు జను నిమ్మొకనికి సొమ్మె,
నడచు వాని నేత్రమ్ములబడును దుమ్ము,
రమ్యహర్మ్యంబుదరి కుటీరమ్ము గద, ప్ర
పంచతంత్రము చిత్రస్వభావ మరయ. 50

సమస్య. దత్తపది:- గని, వని, ముని, పని నిరిష్టారము
రాకుండ భారతార్థముగా పూరించునది

పూరణ. కం॥ దురితము నెఱుగని పరముని
హరిని యుధిష్ఠిరుఁడు వేడి యంప నియతితో
నరుడెంచె సంధికా ముర
హరి యంధావనిపు గాంచ హస్తినగరికిన్ 51

సమస్య. కలముం గని పండితుండు కలవర మందెన్.
పూరణ. కం॥ జలముల బడవను, నీదుట
దెలియని బుధుఁ డొకఁడు నన, నది నడుమ జంఝా
నిలవశమున మునిగెడు నా
కలముం గని పండితుండు కలవర మందెన్ 52

సమస్య. ఆవిరికి మోజుపడియె నయ్యాజ్ఞసేని.
పూరణ. గీ॥ అనిలసుతుఁడు ద్రౌపదియు విహారముగను
వనములో నుండగా వాయువశత వారి
ముందు పడియె సౌగంధిక పుష్పమొకటి,
ఆ విరికి మోజుపడియె నయ్యాజ్ఞసేని. 53

సమస్య, తమ్ములు రాలిపడ్డవి వితర్దికపై వడువాత
నిమ్ముగన్.

పూరణ, ఉ. ముమ్మరమైన వేడ్క దన పుష్పవనమ్మున
సత్యతో విహారమ్మొనరించు చొక్కరుగు ప్రక్కను నాటిన
పారిజాతవృక్షమ్మును గాంచి కృష్ణుడనె జక్కని దృశ్యము
జూడుము, పారిజాత తమ్ములు రాలిపడ్డవి వితర్దికపై వడువాత
నిమ్ముగన్ ॥ 54

ఇతర సమస్యలు

1965 మే నెలలో నరసరావుపేటలో GLLA లైబ్రరి వద్ద జరిగిన భువనవిజయములో నిచ్చిన సమస్య.

దివ్వె వెలుంగుచుండిన గదిన్ నలుమూలలు నిండె జీకటుల్.

పూరణ. ఉ॥ దివ్వె వెలుంగు చెప్పడొక దేవగృహంపు గదిం బవల్ నిశల్। నివ్వటిలంగ నంత నళినీపతి గ్రుంకెను బశ్చిమంబునన్॥ నవ్వడి తేంట్లు జిక్కె వనజంబుల, గన్పడె గొంత వెల్తురా। దివ్వె వెలుంగుచుండిన గదిన్ నలుమూలలు నిండె జీకటుల్॥ 1

సమస్య. రామునిగొల్చి సుమతికవి రాక్షసు గాంచెన్.

పూరణ. కం॥ భీమకవిజననకథ యిది,
భీమేశ్వరు డనెడిపేర వెలయుచు ద్రాక్షా
రామమున నుండు గౌరీ
రామునిగొల్చి సుమతి కవిరాక్షసు గాంచెన్. 2
(కవిరాక్షసుడనగా వేములవాడ భీమకవి.)

సమస్య. హరుని కరంబులందు నలరారుచు నుండెను శంఖ చక్రముల్.

పూరణ. చం॥ పరువడి దుష్టబుద్ధి దను బంపగ వచ్చిన చంద్రహాసునిన్। గర మనురక్తితో విషయ గాంచె, హలాది సులక్షితంబులై। పరగు దదంఘ్రిహస్తతలపాళిపరీక్ష నొనర్చె, దన్మనో। హరుని కరంబులందు నలరారుచు నుండెను శంఖ చక్రముల్. 3

సమస్య. ఫక్కున నవ్వె గౌరి తలబ్రాలను బోయుచు రాజమౌళిపై.

పూరణ. ఉ॥ మక్కువతోడ గౌరి హరుమస్తక మందున బ్రాలు వోయున। ప్పక్కడనున్న చంద్రుతిలయందు బడెన్, బడగాని గౌరి దా। నక్కట పోయుటల్ హరునకా శశికా యను నూహ పుట్టగా। ఫక్కున నవ్వె గౌరి తలబ్రాలను బోయుచు రాజమౌళిపై॥ 4

సమస్య. పతి పతి గలియంగ నొక్క పట్టి జనించెన్.

పూరణ. కం॥ శ్రుతిహితమగు గాంధర్వపు
గతి దుష్యంతుని వరించి కణ్వాశ్రమ మం
దతివ శకుంతల లాలిత
పతి పతి గలియంగ నొక్క పట్టి జనించెన్. 5

సమస్య. ఆఱును మూడు గూడ బదునాఱగు రెంట గుణింప నాల్గగున్.

పూరణ. ఉ॥ ఆరయ చిత్రమా గణనమందున నాఱును మూడునుండి మూ। డాఱును తీసివేసి గని నంతట రెండు నేడు నెట్లు సొం। పారునో, యట్లుగాక సరియా గణనంబున, రెంటితోడనై। దాఱును మూడు గూడ బదునాఱగు రెంట గుణింప నాల్గగున్ ॥ 6

$(63-36=27)$ $2+(5+6+3)=16$. $2\times 2=4$

సమస్య. రాధేయుడు నందినెక్కి రావణు జంపెన్.

పూరణ. కం॥ రాధాసుతు డెవ్వడు గిరి
జాధిపుడే దెక్కి తిరుగు, నవనీపుత్రీ
నాథుం డేమి యొనర్చెను,
రాధేయుడు, నందినెక్కి, రావణు జంపెన్. 7

సమస్య. రావణవాహనుడు గొల్చె రావణు భీతిన్.

పూరణ. కం॥ చేవం గల్గిన దైతే
యావళితో మేఘనాదుడనిలో వీకన్
దేవేంద్రు గెల్వ నాయై
రావణవాహనుడు గొల్చె రావణు భీతిన్. 8

(ఐరావణవాహనుడు=ఐరావతమెక్కు దేవేంద్రుడు)

సమస్య. దత్తపది:- దరి, వరి కరి, మరి ప్రాస స్థానమున నుంచుచు, భాగవతార్థముగా కందపద్యము

పూరణ. కం॥ దరిసెనము వీలు గలుగ దె
వరివాడ వటంచు ద్వారపాలురనిరి లో
గరివరదుడు శయనించెడి
మరియాదగ నోకుచేల మరలి చనగదే. 9

సమస్య. వారలు పంచపాండవులు వారధి కట్టిన వానరుల్ నృపా. క్రమాలంకారము కాక పూరించునది.

పూరణ. ఉ॥ క్రూర నిశాట సంహరణకున్ హరి పూర్ణ
నరావతారముల్ । ధారుణి దాల్చినప్పు దలదాలిచి రా విభు
మాట లెల్ల నే । శూరు లనన్ బరీక్షితుని జూచి శుకుండు
నిటుల్ వచించె న । వ్వారలు పంచపాండవులు వారధి కట్టిన
వానరుల్ నృపా॥ 10

సమస్య. చెలువుగ రామలక్ష్మణులు సీతకు దమ్ములు శంభు డన్నయున్. ఈ పూర్వసమస్యను క్రమాలంకారము కాకుండ పూరించునది.

పూరణ. చం॥ పిలిచెను దండ్రి శంభుడను పేరున నగ్రతనూజు పేర్మితోఁ। బిలిచెను దల్లి సీతయను పేరున రెండవకాన్పు, బిమ్మటన్ । గలిగిరి రామలక్ష్మణులు నంగవ, లయ్యెడ వారు లెంచగా। జెలువుగ రామలక్ష్మణులు సీతకు దమ్ములు శంభు డన్నయున్ ॥ 11

సమస్య. వాసన లేకయున్ యతియు బ్రాసయు లేకయు జంపకం బగున్.

పూరణ. ఉ॥ ఈ సతిమోము పద్మమగు, నీ క్షణయుగ్మము చంచరీకముల్ । శ్రీసఖదంతకుందములు జెల్వగు, నోష్ఠము బింబతుల్యమౌ। నాసిక యందచందమును నాణ్యము వృత్తము నెంచిచూడగా। వాసన లేకయున్ యతియు బ్రాసయు లేకయు జంపకం బగున్ ॥ 12

(ముక్కునకు వాసన లేనప్పటికి వాసనగల చంపక (సంపెంగ) పుష్పముతో బోల్పవచ్చుననియు. యతియు బ్రాసయు లేనప్పటికి వృత్తము (గుండ్రము) గా నుండుటచే, వృత్తములలో నొకటయి యతి ప్రాసలుగల చంపకమాలతో బోల్ప వచ్చుననియు భావము.)

సమస్య. రాముని పుత్రుడౌచు భృగురాముడు సీతకు నాథు డయ్యెడున్.

పూరణ. ఉ। రామవివాహగాథ, భృగురాముని జన్మకథా విశేషముల్ । పామరు డొక్కరుండు విని ప్రశ్న మొనర్పగ జెప్పె నుత్తరం । బీమెయి, జన్మమొందె వెలయించెను జక్రధరుండు రేణుకా। రాముని పుత్రుడౌచు భృగు, రాముడు సీతకు నాథుడయ్యెడిన్ ॥ 13

ఈ గ్రంథకర్తయొక్క యితర గ్రంధములు

1. భారతగర్భ రామాయణము:-ప్రతిపద్యమందును నింకొక పద్యము గర్భస్థమైయుండి మూలపద్యములు రామాయణార్థమును గర్భస్థపద్యములు భారతార్థము నిచ్చును. శ్రీ. చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారు, సి.ఆర్. రెడ్డిగారు, శ్రీ పాదకృష్ణమూర్తిశాస్త్రిగారు చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు మొదలగు పలువురు పండితుల సదభిప్రాయముల బడసినది. 1936 37, 38లలో బి. విద్వానుకును, 1956లో భాషాప్రవీణకును పఠనీయగ్రంధముగా నుండినది. దీనిని బట్టి ఆంధ్రభారతీ తీర్థవారు 6-5-33న కవితాకోవిదయను బిరుదు-నిచ్చిరి. టీకగల ప్రతి 1-00

2. సర్వేశ్వరశతకము. ప్రకృతి మూలమున భగవంతుని కొనియాడు శతకము 0-25

3. మాచర్ల చెన్నకేశవ శతకము

4. గురజాల యిష్టకామేశ్వర శతకము

5. పల్నాటివీరగాధ-వచనము

6. నాగార్జునకొండ చరిత్రము-వచనము

7. పల్నాటిచరిత్రము-వచనము 0-50

వలయువారు :- రావిపాటి లక్ష్మీనారాయణగారు

ఆంజనేయస్వామిగుడివద్ద అరండలుపేట. నరసరావుపేట గుంటూరుజిల్లా. యని వ్రాయవలెను.

శార్వాణీ ప్రెస్, నర్సరావుపేట.

Check List

Book Number	RetHaman	Date	27/07/22
Front Cover	yes	Back Cover	yes
Blank Pages	CI, 33		
Missing Pages	NO		
Prepared By	ch. Ramya	Cutting By	ch. Ramya
Scanned By	ch. Ramya	Pages	45